


నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శనివారం
11-1-2025
పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# ప్రజలను మోదీ దారుణంగా మోసం చేశారు..

## విశాఖ పర్యటనలో విభజన హామీలపై ప్రధాని ఒక్క మాట మాటాడలేదు - మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధం - మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరం : పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల







**విశాఖపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్**

ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. విశాఖ పర్యటనలో భాగంగా శుక్రవారం ఆమె నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెూదా ఇస్తామని మోడీ మోసం చేశారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని షర్మిల విమర్శించారు. ఇంకా ఏమన్నారంటే... మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. విశాఖ స్టీల్ మీద ఎటువంటి ప్రకటన లేదు. ప్రైవేటీకరణ మీద వైఖరి ఏంటో చెప్పలేదు. ఉత్తరాంధ్ర-రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ నిధులు గురించి మాట్లాడలేదు. కడప స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడలేదు. అలాంటి పార్టీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయి. ఇదెక్కడి న్యాయం. అంటూ మండిపడ్డారు. ఏపీ ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో చంద్రబాబుది సక్రమ సంబంధం అయితే... జగన్‌ది అక్రమ సంబంధం. బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన జగన్... రాజశేఖర్ రెడ్డి ఆశయాలను గంగలో కలుపుతున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు మతతత్వ బీజేపీని నిరంతరం వ్యతిరేకించారు. ఆయన వారసులమని చెప్పుకునే జగన్ బీజేపీతో ఎందుకు కొమ్ముకొస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి వారసుల్లో బీజేపీని వ్యతిరేకిస్తుంది నేను మాత్రమే. ఈ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరం" అని షర్మిల పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి, నగర నేతలు పాల్గొన్నారు.

# అధికారుల్లారా.. వ్యవసాయాన్ని కాపాడరూ!


## అభివృద్ధి పేరిట వ్యవసాయం బలి -రెవెన్యూ రికార్డులలో రాజుపాలెం చెరువు? -రైల్వే అధికారుల దురాక్రమణ -కిక్కురమనని జీవీఎంసి, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు


**అనకాపల్లి, జనవరి 10, మేజర్‌న్యూస్**

అనకాపల్లి మండలం జీవీఎంసీ విలీన గ్రామమైన రాజుపాలెం గ్రామంలో అభివృద్ధి పేరిట వ్యవసాయాన్ని బలి చేస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఏళ్లతరబ



డి ప్రధాన రహదారి సమస్యతో సతమతం అవుతున్నామని జాతీయ రహదారి నుంచి మా గ్రామం వరకు ఇటీవల రహదారి, రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి మంజూరు అయ్యాయని ఇది శుభపరిణామం అని అన్నారు. కాగా రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు పోయిన రైతులకు ఎటువంటి ఆధారం లేకపోయినప్పటికీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని స్వాగతించామని, అయితే భూ అధీక్రమణ చట్టం 2013 ప్రకారం పరిహారం చెల్లిస్తామని చెప్పడం సరికాదని, నేటికీ 11 ఏళ్ళు గడచిన నాటి పద్ధతులు ప్రకారమే పరిహారం ఇవ్వడం సమంజసం కాదని, ఉన్నతాధికారులు మరోమారు పునరాలోచన చేయాలని కోరుతున్నా నేటి వరకు సదరు పరిహారం మాకు అందలేదని అన్నారు. అయితే రైల్వే వంతెన నిర్మాణంలో భాగంగా సమీపంలోని సర్వే నంబర్ 151లోని సుమారు 7.20 ఎకరాల చెరువు భూమిని, 152 లోని 0.54 సెంట్ల శ్మశాన వాటిక స్థలాన్ని మట్టి కుప్పలతో పూడ్చివేస్తున్నారని, ఇదేం టని ప్రశ్నిస్తే రైల్వే స్థలమని బ దులిస్తున్నారని అన్నా రు. టీడీపి గత ప్రభుత్వ హయాం లో పీలా గోవిం ద సత్యనారాయణ ఆధ్వర్యంలో సుమారు కోటి రూపాయ లతో శ్మశాన వాటిక ఆధునీకరణ చేశామని, మా పూర్వీకుల నుంచి 151 సర్వే నంబర్ చెరువుగానే ఉందని, రెవెన్యూ రికార్డులలో సైతం చెరువుగా నమోదై ఉందని, అంతేకాకుండా సర్వే నెంబర్ 154 లోని గైరమ్మ గెడ్డ ద్వారా కొండకొనల నుంచి వచ్చే వర్షపు నీరు ఉప్పుగెడ్డ, చెరువు మీదుగా అవఖం డం, కొండకర్ల ఆవలోకి వెళ్తుందని, సిరసపల్లి, సాలాపువాని పాలెం, కొత్తూరు, రాజుపాలెం తదితర ప్రాంతాలకు చెందిన సుమారు 2 వేల ఎకరాల భూములకు నీరు అందిస్తోందని అన్నారు. ఇంత జరుగుతున్నా జీవీఎంసీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు స్పందించకపోవడం విచిత్రమని అన్నారు. అయితే ఇప్పటివరకు చెరువు, శ్మశాన వాటిక ఆక్రమణల విషయం మాకు రెవెన్యూ వర్గాలు కానీ, గ్రామ నాయకులు గాని, అధికారులు గాని ఎవరూ





తెలిపలేదని వాపోయారు. ఉన్నతాధికారులు పునరాలోచన చేసి చెరువు గర్భాన్ని, శ్మశాన వాటిక స్థలాలను కాపాడాలని వ్యవసాయాన్ని బ్రతికించా లని ఈ సందర్భంగా రైతులు వేడుకుంటున్నారు.

# ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్



**నరసన్నపేట, జనవరి 10, మేజర్‌న్యూస్**

ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో తొక్కిసలాట కారణంగా భక్తులు మృతికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని, భద్రతను గాలికి వదిలేసి ఆరుగురు మృతి ఘటనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ డిమాండ్ చేశారు. ' ఇది ప్రభుత్వం చేసిన తప్పు. ప్రభుత్వమే దీనికి పూర్తి బాధ్యత తీసుకోవాలి. చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి.. ప్రభుత్వం తప్పిదంగా ఒప్పుకుంటూ ఉచిత వైద్యం అందించాలి. వారు డిశ్చార్జి అయి ఇంటికి వెళ్లేటప్పుడు కనీసం రూ.5 లక్షలు అందించాలని చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం '. అని కృష్ణ దాస్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, హెూం మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి, టీటీడీ చైర్మన్, ఈవో, అడిషనల్ ఈవో, ఎస్పీ, కలెక్టర్, రెవెన్యూ అధికారులు అందరూ బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. గతంలో గోదావరి పుష్కరాల సమయంలో 29 మందిని పొట్టన పెట్టుకున్న ఘనత ఈ చంద్రబాబుది కాదా? అంటూ ఆయన ప్రశ్నించారు.

# భోగి మంటలు తారు రోడ్లపై వేయరాదు

## జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

**విశాఖపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్**



విశాఖపట్నం జనవరి 10: నగరంలో ప్రజలు ఎంతో ఆనం దంగా జరుపుకునే పండుగలలో భోగి పండుగ ప్రత్యేకమని, దాన్ని నగర ప్రజలు తారు రోడ్లపై వేయరాదని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జివిఎంసి నిధులతో నగర ప్రజల సౌకర్యార్థం వేసిన రోడ్లపై భోగిమంటలు వేయడం ద్వారా రోడ్లపై తారు కరిగి రోడ్లపై గుంతలు ఏర్పడడం వలన నగర సుందరీకరణ కోల్పోవడమే కాకుండా, జివిఎంసికి ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, అందువలన రోడ్లపై భోగిమంటలు వేయకుండా మైదానం లేదా ఖాళీ ప్రదేశాలలో ప్రజలు భోగిమంటలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. భోగి మంటలు రోడ్లపై వేయడం వలన వాహనదారులకు అసౌకర్యం కలగడమే కాకుండా ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకా శముందన్నారు. భోగి మంటలు తారు రోడ్డుపై వేసే వారిపై జరిమానా విధించడమే కాకుండా చట్టపరమైన చర్యలు చేపడతామని కమిషనర్ హెచ్చరించారు. భోగి మంటలు తారు రోడ్ల పైన, పార్కులలో ఏర్పాటు చేయకుండా ప్రజా ప్రతినిధులు, పలు సంఘాల నాయకులు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోలు సహకరించి రోడ్లను పాడుచేయ కుండా ఔత్సాహికులకు అవగాహన కల్పించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు టీజేఎఫ్‌తోనే సాకారం కావాలి

## సంస్కృతి, సంప్రదాయాలు చాటిచెప్పడం అభినందనీయం : నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ వెల్లడి ఘనంగా తెలుగు జర్నలిస్టుల ఫోరమ్ సంక్రాంతి సంబరాలు




**విశాఖపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్**

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించాలన్న కోరిక నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. ఆ కల టీజేఎఫ్ తోనే సాకారం కావాలని ఆకాంక్షించారు. టీజీఎఫ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు అభినంద నీయమని ప్రశంసించారు. తెలుగు జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ, గతంలో టీజేఎఫ్ జర్నలిస్టుల భద్రత కోసం హెల్మెట్ల ను పంపిణీ చేసిన కార్యక్రమం తనకు ఎంతో నచ్చిందని, ఇది ఎందరికో స్ఫూర్తి దాయకమని కొనియాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలను చాట ి చెప్పేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్య క్రమం లో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు. పాత్రికేయులకు ఎటు వంటి సహాయ సహకారాలు కావాలన్నా ఉపకార్ ట్రస్టు ద్వారా చేయూతను అందిస్తామని సినీ హీరో కంచర్ల ఉపేంద్ర అభయమిచ్చారు. ఇలాంటి కార్యక్రమానికి తనను ఆహ్వానించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, తెలుగు జర్నలిస్టుల ఫోరమ్ సంక్రాంతి వేడుకల్లో తన సొంత మిగతా 2లో

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు టీజేఎఫ్‌తోనే సాకారం కావాలి



(మొదటి పేజీ తరువాయి)

కుటుంబంతో పాల్గొన్నంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. జర్న లిస్టులకు ఎటువంటి సమస్య వచ్చినా ఎలాంటి పోరాటానికైనా సరే చేయడానికి సిద్ధంగా ఉన్నానని బీజేపీ అరకు పార్లమెంట్ ఇన్ చార్జి పరశురామ రాజు తెలిపారు. పని ఒత్తిడిలో అల సిపోయే జర్నిలిస్టులు ఇలాంటి వేడు కలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పాత్రికేయుల సంక్షేమం కోసం తెలుగు జర్నలిస్టుల ఫోరమ్ చాలాకాలంగా అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలు చేపడుతోందని, అందులో భాగంగానే సంక్రాంతి సంబరాలు నిర్వహించామని తెలుగు జర్నిలిస్టు ఫోరమ్ (టీజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఈశ్వర చౌదరీ వెల్లడించారు. ఈ సందర్భంగా వేడుకల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. సంక్రాంతి సంబరాల వేడుకల్లో భాగంగా సంక్రాంతి కానుకలను జర్నలిస్టులకు ముఖ్య అథిధులు చేతులు మీదుగా అందచేసారు. ఈ వేడుకల్లో తెలుగు జర్నలిస్టు ఫోరమ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. జార్జ్, విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రావు, కార్యదర్శి పీటర్ ప్రదీప్, వైస్ ప్రెసిడెంట్ వెంకట్ తో పాటుగా గౌరవ సలహాదారు ముళ్లపూడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకదశి

విశాఖపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్

ఉత్తరాంధ్రలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేకువ జామునే ఉత్తర ద్వారదర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ప్రత్యేక పూజలు, హారతుల అనంతరం స్వామివారు భక్తులను కటాక్షించారు. వేళ వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పవిత్ర ధనుర్మాసంలో సూర్యుడు ఉత్తరాయణానికి మారే వైకుంఠ ఏకాదశి రోజున భగవంతుడిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలు ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## తిరుపతి తొక్కిసిలాటలో మరణించిన శాంతి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ జనవరి 10:- విశాఖ ఉత్తర నియోజకవర్గం 55 వ వార్డులో నివాసం ఉంటున్న శ్రీమతి కండిపిల్లి శాంతి తిరుపతి తోకిసలాట దుర్ఘటనలో మరణించగా ఆమె పార్థివ దేహానికి ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ శ్రీ పి విష్ణుకుమార్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకి గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సహాయం గురించి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా మరియు కుటుంబంలో ఉన్న ఒకరికి ఉద్యోగ కల్పన గురించి తెలియపరచడం అయింది అలాగే కుటుంబ సభ్యులకు మేం అండగా ఉంటామని ధైర్యము చెప్పి దహన సంస్కార నిమిత్తం ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా గోపాలపట్నం తాసిల్దార్ గారు, ఉత్తర నియోజకవర్గం జనసేన ఇన్చార్జి ఉషాకిరణ్ గారు ఈతలపక సుజాత, అరుణ్ బాబు, లెక్కల కృష్ణ, శ్రవణ్, టిడిపి జనసేన బిజెపి వార్డు అధ్యక్షులు టిడిపి జనరల్ సెక్రెటరీ నజీర్ తదితరులు పాల్గొన్నారు..

## పండగకి ఊరేళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి..

### సి ఐ రేవతమ్మ..ఎస్సై వై. తారకేశ్వరరావు ఏ ఎల్ పురం ఎస్సై పి. రామారావు గొలుగొండ








గొలుగొండ, మేజర్ న్యూస్ జనవరి 10:- సంక్రాతి పండుగకి ఉరికెళ్తున్నారా అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ శుక్రవారం తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు స్థానిక సీఐ మాట్లాడుతూ సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ఊరికి వెల్లాల్సి వస్తే వారు విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు,బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు.లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు అవి తమతో పాటే తీసుకెళ్లాలని సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం ఏర్పాటు చేసుకోవలన్నారు. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి అన్నారు. వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం అని అన్నారు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలని ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదన్నారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్ సెక్యూరిటీ గార్డ్ సర్వెంట్ గా నియమించుకోవాలని మీ ఇంట్లో %జజ% కెమారాలు పెట్టినట్లు అయితే దాని ద్వారా ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని పరిసర ప్రాంతాలను లైవ్ లో ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు అన్నారు. ఊరికి వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నరు. ఎట్టి పరిస్థితులలో సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టవద్దు అన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయల్ 100 కి సమాచారం అందించాలి అని రూరల్ సి ఐ రేవతమ్మ అన్నారు.

## శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ద్వివక్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం



భీమునిపట్నం, జనవరి, 10, మేజర్ న్యూస్ : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భముగా శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో,శుక్రవారం ఉదయం 4:00 గం నుండి స్వామివారి ఉత్తర ద్వార దివ్య దర్శనం కల్పించారు. భీమిలి పరిసర ప్రాంత 10,000 మంది భక్తులు స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు సేవించి నారు. ఈ కార్య క్రమం ఆలయ అర్చకులు పురాణం శేషా శేషాచార్యులు, విష్ణు వారి పర్యవేక్షణలో జరుగగా, ఆలయ ట్రస్తీస్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి,కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాస రావు, రఘునాథ రెడ్డి, శర్మగారు, వి.తాతాజీ, వారి ఆధ్వర్యంలో కడు వైభవముగా జరిగినది.

## గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వెల్లడి**

**పల్లె పండుగలో పెద్ద ఎత్తున రహదారులు నిర్మాణం ప్రభుత్వవిప్ జగదీశ్వరి**

**పాల్గొన్న టిడిపి కన్వీనర్ మధు, తవిటినాయుడు, పురుషోత్తం నాయుడు, రాంబాబు, తదితరులు**







గరుగుబిల్లి, జనవరి 10 ,మేజర్ న్యూస్: గ్రామాలభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగు తోందని కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని శివ్వాము గ్రామంలో దాదాపు 3 లక్షల రూపా యలు వ్యయముతో ప్రధాన రహ దారి నుంచి నాగావళి నదికి వెళ్లేం దుకు నిర్మాణం చేపట్టిన సిమెంట్ రహదారిని శుక్రవారం ప్రారంభిం చారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ జగదీ శ్వరి మాట్లాడుతూ గ్రామపంచాయ తీలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈమేరకు కూటమి ప్రభుత్వం ప్రజల కు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ముందు అభివృద్ధి పథంలో నడిపిం చేందుకు తనవంతు కృషి చేస్తున్నా నని అయితే నియోజకవర్గం అభి వృద్ధి చేయడానికి తనతోపాటు నాయకులు, ప్రజలు, కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు అక్కేన మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రా పు పురుషోత్తంనాయుడు, మరడాన తవిటినాయుడు ,అంబటి తవిటి నాయుడు (రాంబాబు) ,పల్ల పాపి నాయుడు, గుంట్రెడ్డి అప్పలనా యుడు, ఎంపీడీవో జి పైడితల్లి, రాయల పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భోగి పండగ సందర్భంగా పిజిఆర్ఎస్‌కు సెలవు

### జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు



అనకాపల్లి ప్రతినిధి, జనవరి 10, మేజర్ న్యూస్: జనవరి 13వ తేదీన బోగి పండుగ సంధర్భంగా ప్రభుత్వ సెలవు దినము నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పి.జి.ఆర్.ఎస్.) జనవరి 13వ తేదీన నిర్వహించబడదని జిల్లా రెవిన్యూ డివిజినల్ అదికారి వై. సత్యనారాయణరావు తెలియజేసారు. కావున ప్రజలు పై విషయము గమనించవలిసినదిగా తెలియజేసారు.

## కోడి పందెం రాయుళ్ళుని పట్టుకున్న టాస్క్ ఫోర్స్‌పోలిసులు



ఆనందపురం, జనవరి 10 మేజర్ న్యూస్: ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆనందపురం మండలం రామవరం గ్రామంలో కోడి పందెం రాయుళ్ళు ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్‌పోలిసులు..కోడి పందేల్లో మాజీ ఎమ్మెల్యే ను పట్టుకున్న పోలిసులు..సుమారు 2 లక్షల 7 వేలు రూపాయలు 8 కోళ్ళు.. 20 కోడి కత్తులు..29 మంది పందెం రాయుళ్ళు అదుపులోకి తీసుకున్న పోలీసులు గాజువాక మాజీ ఎంఎల్ఏ చింతలపూడి వెంకట్రామయ్య తో పాటు 28 మంది పై కేసు నమోదు చేసిన ఆనందపురం పోలిసులు.

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం

### - మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

బుచ్చయ్యపేట, జనవరి 10, మేజర్ న్యూస్: రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం వైసీపీ కార్యకర్తలపై



కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని చోడవరం మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మండిపడ్డారు. 2024 డిసెంబర్ 30వ తేదీన బుచ్చయ్యపేట మండలం దిబ్బిడి గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకోగా కూటమి నాయకులు ప్రేరేపించి వైసిపి వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం వారి నైజానికి నిదర్శనం అన్నారు. శుక్రవారం అరెస్ట్ అయిన చినబాబు మరియు నాయకులు బెయిల్ పై విడుదల కావడంతో వారి ఇంటికి వెళ్లి ధర్మశ్రీ పరామర్శించి ధైర్యం చెప్పారు. గతంలో తమ ప్రభుత్వం ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు. కేవలం వ్యక్తిగత కక్షలు పెట్టుకొని అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పంచుకోవాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ మంచి పేరు తెచ్చుకోవాలి తప్ప ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ గొంపా అప్పారావు, బుచ్చయ్యపేట మాజీ సర్పంచ్ సుంకర గాంధీ, మరియు దిబ్బిడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు

బుచ్చయ్యపేట, జనవరి 10, మేజర్ న్యూస్: మండలం లో దిబ్బిడి మరియు బుచ్చయ్యపేట గ్రామాల్లో ఉపాధి హామీ



నిధుల నుండి నూతనంగా నిర్మించిన సి.సి రోడ్లను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్ .ఎస్ రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు కు సన్మానం చేశారు. నిధుల మంజూరుకు వినతి గ్రామంలో గల పైడితల్లమ్మ అమ్మవారి ఆలయ మండపం నిర్మాణానికి, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి, పలు సి.సి రోడ్డు ల నిర్మాణం నకు నిధుల మంజూరు చేయాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, సీనియర్ నాయకులు డోంకిన అప్పలనాయుడు, ఎం.పీ.డి.ఓ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, పాల సంఘం అధ్యక్షులు ముమ్మిన సూర్యనారాయణ, సానపతి శ్రీనివాసరావు, పెడిరెడ్ల రాజు, ముమ్మిన నాగరాజు, సానపతి మణికంఠ, సుంకర శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ

గాజువాక ,మేజర్ న్యూస్ : జీవీఎంసీ 58 వ వార్డ్ పిలకవానిపాలెం కాలని, శ్రీహరిపురం లో ఇఫ్కో (సమగ్ర రైతు సహకర సంస్థ) ఆధ్వర్యంలో మైక్రో లెండింగ్ లో భాగంగా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టిడిపి ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొని మహిళలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ




మహిళలకు ఇఫ్కో సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు అందజేయడం ఎంతో ఆనందకరమైన విషయం అని అన్నారు. అనంతరం ఇఫ్కో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇఫ్కో సంస్థ అందిస్తున్న ప్రోత్సాహకలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మహిళ బృందాలకు స్వయం ఉపాధి కల్పించాయన్నారు. మహిళలకు స్వయ ఆర్థిక అభివృద్ధికి ఆర్థికంగా సహకరిస్తు వారి జీవనసాధికి ఉపయోగనుడే వివిధ రకాల వస్తు ఉత్పత్తికి శిక్షిణ పరిశ్రమ స్థాపనకు పూర్తిగా సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ కోరాడ శ్రీను, 58 వ వార్డు ఇంచార్జ్ శ్రీ సీతారాం , స్టేట్ వెలమల కమ్యూనిటీ క్లస్టర్ ఇంచార్జ్ సిహెచ్ రామ్మోహన్ నాయుడు , వార్డు ఇంచార్జ్ లు,జనసేన నాయుకులు, విశాఖపట్టం డి. పి. యమ్ కూమారస్వామి మండల ఎగ్జిక్యూటివ్ లు రాజ్యలక్ష్మి, సావిత్రి అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా రెవిన్యూ మంత్రి జన్మదిన వేడుకలు

గాజువాక, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర సర్దార్ గౌతు లచ్చన్న గీత సహకులాల యువజన సంఘం అధ్యక్షులు ఏకుల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు ట్రూత్ చారిటబుల్ ట్రస్ట్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కటింగ్ చేసి పేద అనాథ పిల్లలకు కేకులు



తినిపించి అనంతరం వారికి అల్పాహారం , పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అనగాని సత్యప్రసాద్ సేవా దృక్పథంతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి ఆయన ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్యం పాలసీ అమలులో ముఖ్యపాత్ర వహించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో గీత కులస్తులు సమస్యలను పరిష్కారం కొరకు శక్తివంతన లేకుండా కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నెల్లి అప్పలరాజు,పింకీ అభిషేక్, న్యాయవాది పోలవరపు రమణబాబు, అనిపెద్ది ఈశ్వరరావు, సంజీవ్ ప్రసాద్ ,కారి కుమార్,బి రామారావు,మామిడి వాసు, చల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల అక్షరాస్యతతోనే బాల్య వివాహాలు అదుపులోకి వస్తాయి



రావికమతం జనవరి 10 మేజర్ న్యూస్: బాల్య వివాహాలు అరికట్టడానికి ప్రభుత్వం కఠినమైన చట్టాలు అమలు చేస్తున్నప్పటికీ ఎదొక మూల ఇంకను బాల్యవివాహాలు కొనసాగుతున్నాయని స్త్రీ సంక్షేమ శాఖ బాల్యవివాహాల నిరోధిక ప్రతినిధి లోవరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కొత్తకోట జూనియర్ కాలేజీ విద్యార్థినిలకు బాల్య వివాహాల వలన ఎదురయ్యే అనర్థాలను వివరించారు. బాలికలందరూ అక్షరాస్యులు అయితే పెద్దలు ఒత్తిడి చేసినప్పటికీ బాల్య వివాహాలను తిరస్కరించగలిగే శక్తి వస్తుందన్నారు. ఈ కారణంగా నిర్బంధ బాలిక విద్యను ప్రోత్సహించాలని కోరారు. బాల్య వివాహాలు ఎదురైన పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్లు 100,1098,112కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

## పరవాడలో దోమల మందు ప్యాగింగ్

పరవాడ, జనవరి 10, మేజర్ న్యూస్ :దోమల నిర్మూలనకు గ్రామంలో ప్యాకింగ్ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ సిరపురలు అప్పలనాయుడు తెలిపారు .శనివారం గ్రామంలో భారీ ప్యాకింగ్ మిషన్ ను ఆటోలో తీసుకువచ్చి గ్రామాల గ్రామంలో గల అన్ని వీధులలో ప్రధాన సెంటర్లలో దోమల నిర్మూలనకు ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి ధర్ పట్నాయక్, పంచాయతీ సిబ్బంది రొంగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ కాలనీ మురికి వాడను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్




విశాఖపట్నం, జనవరి 10(మేజర్‌న్యూస్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్ -5 లో గల శ్రీ కన్య థియేటర్ సమీపంలో గల ఇందిరా గాంధీ కాలనీ మురికివాడ ప్రాంతంలో నివాసితులకు అవసరమగు మౌలిక వసతులను కల్పించాలని జీవీఎంసీ అధికారులకు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఆయన 42 వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి, జి వి ఎం సి అధికారులతో కలసి ఇందిరా గాంధీ కాలనీ మురికివాడ నివాసిత ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా ఇందిరా గాంధీ కాలనీ మురికివాడ ప్రాంతంలో నివాసముంటున్న 76 ఇళ్ల కుటుంబాలను పరిశీలించి ,నివాసితులతో మాట్లాడుతూ వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తవిటమ్మ అనేవృద్ధురాలు అక్కడే నివాసితురాలుగా 50 సంవత్సరాలుగా కుటుంబంతో నివసిస్తున్నామని ,ఈ ప్రాంతంలో ఉన్న అందరికీ ఇళ్ల పట్టాలు అందించమని, వీధిలైట్లు వెలగక , కొన్ని మౌలిక సదుపాయాలు లేనందున నివాసితులు ఇబ్బంది పడుతున్నామని వివరిస్తూ ఆయా సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ను కోరారు. సుమారు 20 ఇళ్లకు వర్షాలు కారణంగా ప్రమాదాలు జరుగుతాయని కరెంటు సదుపాయాన్ని ఈపీడీసీఎల్ కల్పించలేనందున చీకట్లోనే నివసిస్తున్నారని కొంతమంది నివాసితులు కమిషనర్ కు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా ఇందిరా గాంధీ కాలనీ మురికివాడలో 76 కుటుంబాలు నగరంలో కూలి పనులు చేసుకుంటూ నివసిస్తున్నాయని వారికి జీవీఎంసీ నుండి ఇళ్లపట్టాలను మంజూరు చేయమని కోరుతూ మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం మురికివాడ ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్ వీధిలైట్లను వెంటనే వెలిగేలా, అలాగే అవసరమగు మౌలిక సదుపాయాలు కల్పించే చర్యలు వెంటనే చేపట్టాలని కార్యనిర్వాహక ఇంజనీర్లు తారా ప్రసన్న, మురళీకృష్ణ లకు, అలాగే ఆ ప్రాంతం యొక్క పూర్తి వివరాలను, నివాసితుల వివరాలను వెంటనే సమర్పించాలని ఏసిపి శాస్త్రి కు, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్ లకు కమిషనర్ ఆదేశించారు. ఇళ్ల పట్టాల మంజూరుకు సంబంధించి ఇందిరాగాంధీ కాలనీ మురికివాడ ప్రాంతం యొక్క పూర్తి వివరాలపై అధికారులతో, సంబంధిత కార్పొరేటర్ , సంఘ నాయకులతో కూలంకుశంగా చర్చించి సమస్య పరిష్కార మార్గానికి త్వరలోనే చర్యలు చేపడతానని కమిషనర్ నివాసితులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ బి.రాము, సహాయ వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు



విశాఖపట్నం, మేజర్‌న్యూస్ : వైకుంఠ ఏకాదశి పర్వదినం శుభ సందర్భంగా జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు, పద్మజ దంపతులు తిరుమలలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారిని ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి స్వామి వారిని దర్శించుకున్నారు. పవిత్రమైనటువంటి ఏకాదశి పర్వదినాన స్వామి వారి దర్శనం పూర్వ జన్మ సుకృతం అని ఎమ్మెల్యే వంశీ గారు తెలిపారు.

## అద్భుత మహిళలు నినాదంతో ప్రపంచ యాత్రకు సిద్ధమైన సాహసీకుడు భరద్వాజ్ దయల

# విశాఖ నుంచి మార్చి 8న ప్రారంభం




విశాఖపట్నం, జనవరి 10(మేజర్‌న్యూస్): మహా విశాఖ నగరానికి చెందిన సాహసీకుడు భరద్వాజ్ దయాల మరోసారి ప్రపంచ యాత్రకు సిద్ధమయ్యారు. మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖ నగరం నుండి ప్రపంచ యాత్రకు భరద్వాజ్ బయలుదేరుతున్నారు. 10 లక్షల అద్భుతమైన మహిళలు అనే నినాదంతో తన యాత్రను ప్రారంభిస్తున్నారు. ప్రపంచంలోని ఏడు ఖండాలు, 195 దేశాలలో ఆయన పర్యటిస్తారు. ఈ పర్యటనలో పది లక్షల అద్భుతమైన మహిళల ఫోటోలను చిత్రీకరిస్తారు. ఆ ఫోటోలు ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మహిళలు స్థితి గతులను తెలియజేసే ప్రయత్నం ఆయన చేపట్టారు. ప్రపంచంలో సగం ఉన్న మహిళలు ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారు. అదే సందర్భంలో ఎన్నో ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నారు. ఈ అంశాలను ఫోటోల ద్వారా ప్రపంచానికి తెలియజేసేందుకు భరద్వాజ్ ఈ యాత్రను చేపట్టారు. స్వతహాగా సినిమాటోగ్రాఫర్ అయిన భరద్వాజ్ ఐటీ రంగంలో లో కూడా ఉన్నారు. 2004లో మోటర్ సైకిల్ మీద భారతీయ చేసిన భరద్వాజ్ 2006లో ప్రపంచ యాత్ర చేశారు. ప్రపంచ యాత్రలో ఐదు ఖండాలు 16 దేశాల మీదుగా 47 వేల కిలోమీటర్లు ప్రయాణం చేశారు. భారత యాత్ర రహదారి భద్రత గురించి చేస్తే, ప్రపంచ యాత్ర ప్రజలను చైతన్య పరుస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలంటే మన యాత్ర నిర్వహించారు. తాజాగా మహిళా శక్తి గురించి ప్రపంచానికి తెలియజేసేందుకు ఈ యాత్రకు సిద్ధమయ్యారు. ప్రపంచంలో ఉన్న మహిళలను ఒక తాటి మీదకు తీసుకువచ్చేందుకు తన ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని, స్ఫూర్తి నింపుతుందని భరద్వాజ దయాల ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ మేరకు వీ. జే .ఎఫ్. ప్రెస్ క్లబ్ లో శుక్రవారం పాత్రికేయులు సమావేశంలో తన పర్యటన వివరాలను వెల్లడించారు. ఒక్కొక్క దేశంలో అవసరమైన మేరకు సమయాన్ని కేటాయించి, అక్కడ మహిళలను కలుసుకొని వారి స్థితిగతులు, ఆర్థిక పరిస్థితి, కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు గురించి తెలుసుకొని అందుకు అనువైన ఫోటోలు తీసుకుంటారు. మిలియన్ అమేజింగ్ ఉమెన్ పేరుతో చేపట్టిన ఈ సాహస యాత్ర విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సొంత గడ్డ విశాఖ నుంచి ప్రపంచ యాత్ర మొదలు పెడుతున్నట్లు భరద్వాజ్ తెలిపారు. పాత్రికేయులు సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ ఎన్. నాగేశ్వరరావు, పర్యావరణవేత్త సోహన్ అట్టంగడి, సాహస మహిళ వైశాలి, జె.సి.ఏ. మహిళా విభాగం అధ్యక్షురాలు కలిక పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**-డీఎంహెచ్ఓ జీవన రాణి**

**-కొండవెలగాడ, జరజాపుపేట ప్రభుత్వాస్పత్రుల తనిఖీ**



నెల్లిమర్ల, జనవరి 10, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ జీవన రాణి సూచించారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట అర్బన్ హెల్త్ సెంటర్, కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. మందుల నిల్వలు పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాల అమలుపై సంబంధిత వైద్యాధికారులు డాక్టర్ పివి శిరీష, డాక్టర్ వై ధనుంజయ్ లను ఆరాతీశారు. హై రిస్క్ గర్భిణులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వంద రోజుల టీబీ కార్యక్రమం అమలుపై ఆరాతీసి, తగు సూచనలు జారీచేశారు. కిల్కరీ యాప్ వినియోగంపై ఆశా కార్యకర్తలతో మాట్లాడారు. డీఎంహెచ్ఓ వెంటసీసీ సూరి అప్పారావు, ప్రేమ్ అనిల్ కుమార్ ఉన్నారు.

# ఆర్గానిక్ ఉత్పత్తులు ఆరోగ్యకరం

**- జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్**

విజయనగరం బ్యూరో,మేజర్ న్యూస్ , జనవరి 10 : ఆర్గానిక్ ఉత్పత్తులు ఆరోగ్యానికి మంచి చేస్తాయని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ప్రకృతి సహజ సిద్ధంగా రైతులు పండించిన ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ



ప్రదర్శనను జిల్లా కలెక్టర్ అంబేద్కర్, జే.సి సేతు మాధవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడి ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తున్నారు, ఎంత పెట్టుబడి పెడుతున్నారు, ఎంత లాభం వస్తోంది, అందులో సమస్యలేమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన రైతులు ఈ సంత లో పలు రకాల ఆకు కూరలు, కూరగాయలు, చిరు ధాన్యాలు, ఆర్గానిక్ బెల్లం, పలు వెరైటీ ల కొత్త బియ్యం , ఆర్గానిక్ వంటకాలు, తిను బండారాలు, అరిసెలు, ఇతర మిటాయి లు, భోగి పిడకలు, అరటి, జామ పండ్లు తదితర ఉత్పత్తులను ప్రదర్శించారు. మధ్యాహ్నం 1 గంట వరకు విక్రయించగా కలెక్టరేట్ , చుట్టూ పక్కల శాఖల నుండి విచ్చేసిన ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై కొనుగోళ్ళు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున ఆర్గానిక్ పంటలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 12 వేల ఎకరాల్లో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నారని, ప్రజలు కూడా ఈ ఉత్పత్తుల పై ఆసక్తి కనబరుస్తున్నారని, ఈ సాగును పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తారక రామ రావు, ఇతర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# 12న నవోదయ మోడల్ పరీక్ష


డుంబ్రిగుడ, జనవరి 10 మేజర్ న్యూస్:- ఈనెల 12న పి.ఆర్.టి.యు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నవోదయ పరీక్షలను అరకులోయ గవర్నమెంట్ హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జి గెన్ను , అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పరీక్షలు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఉంటుందని నవోదయ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఈ మోడల్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా రామతీర్థం

**గిరిప్రదక్షిణకు వెల్లువలా జనసందోహం**

**వేడుకగా మెట్లోత్సవం**

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల గట్టి బందోబస్తు**


నెల్లిమర్ల, జనవరి 10, మేజర్ న్యూస్ : విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం శుక్రవారం జనసంద్రంగా మారింది. పవిత్ర ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తరద్వారంలో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. మునుపెన్నడూ లేని విధంగా గిరిప్రదక్షిణకు వేలాదిమంది భక్తజన సందోహం తరలివచ్చారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి భక్తులను దర్శనాలకు అనుమతించారు. స్వామి వారిని మేళతాళాలతో పల్లకిలో తిరువీధిలో ఊరేగించారు. బోడికొండ మెట్ల మార్గం వరకు ఊరేగింపు చేపట్టి, అక్కడ మెట్లోత్సవం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గోపూజ జరిపించారు. 9.30 గంటలకు గిరిప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభమైంది. భక్తుల కోలాటం, భజనలు మధ్య స్వామి వారిని గిరిప్రదక్షిణ గావించారు. ఆ ప్రాంతమంతా శ్రీరామ నామ స్మరణతో మారుమోగింది. సాయంత్రం వరకు గిరిప్రదక్షిణ కార్యక్రమం కొనసాగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు వెల్లువలా 20 వేల మంది భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ఆద్యంతం కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. దేవస్థానంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భోగాపురం సిఐ జి రామకృష్ణ ఆధ్వర్యంలో నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్, పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. వేకువజామున 5 గంటల నుంచి సాయంత్రం వరకు ఆలయం వద్ద, బోడికొండ చుట్టూ పహారా కాశారు. మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు, నెల్లిమర్ల ఎంపీపీ అంబల్ల సుధారాణి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబల్ల శ్రీరాములనాయుడు, జనసేన జిల్లానాయకులు లోకం ప్రసాద్, లోకం వర్షిణి, రామతీర్థం సేవా పరిషత్ అధ్యక్షుడు జ్యోతి ప్రసాద్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# అభివృద్ధి పథంలో మునగపాక

మునగపాక మేజర్ న్యూస్ జనవరి 10 మండల కేంద్రమైన మునగపాక గ్రామపంచాయతీ పరిధిలో ఒకటో వార్డులో మంచినీరు కుళాయిలు సర్పంచ్ దిమ్మల అప్పారావు చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి




ధ్యేయంగా మా పాలకవర్గం పనిచేస్తుందని, గ్రామ ప్రజలు, పెద్దలు సహకారంతో మా పంచాయతీ సిబ్బంది తో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని అన్నారు, సంక్రాంతి సందర్భంగా గ్రామంలో పేరుకుపోయిన మట్టి దెబ్బలను జెసిబి తో తొలగించి, గ్రామ వీధుల్లో పోయిన వీధిలైట్లు స్థానంలో కొత్త లైట్లు ఏర్పాటు చేసి గ్రామాన్ని సుందరవందంగా తయారు చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సెక్రెటరీ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ త్రిమూర్తులు, ఒకటో వార్డు నెంబరు కోయిలాడ రామచంద్రరావు,వార్డులో ఉన్న గ్రామ పెద్దలు కూడా పాల్గొనడం జరిగింది.



# శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ

మునగపాక మేజర్ న్యూస్ జనవరి 10 మండలం, లో నాగులపల్లి గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు ఈరోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ దర్శించుకున్నారు, ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ప్రజలందరికీ సిరిసంపదలు, భోగభాగ్యాలు, కలగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అందరూ బాగుండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు, ప్రజలందరూ ఆధ్యాత్మిక దైవచింతల కార్యక్రమాలను పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్ ఆలయ నిర్వహకులు దాడి ప్రకాష్ గారు,కర్రి వాసు, మల్ల అప్పలనాయుడు,మల్ల గోవిందం, కాండ్రేగుల వెంకట్, మొల్లేటి రాంజీ,విల్లూరి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



# విజయంతో తిరిగి రావాలి

**- 13 నుంచీ కేరళలో మహిళా అంధుల జాతీయ క్రికెట్ టోర్నీ - ఆల్ ద బెస్ట్ చెప్పిన ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు**




విశాఖపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్ : కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్‌లో ఈ నెల 13వ తేదీ నుంచి 19 రాష్ట్రాలతో జరిగే జాతీయ స్థాయి అంధుల మహిళా క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఆంధ్ర జట్టు శనివారం విశాఖపట్నం నుంచి బయలుదేరింది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) సహకారం, విభిన్న ప్రతిభావంతుల క్రికెట్ కమిటీ ఆధ్వర్యంలో అంధుల మహిళా క్రికెట్ జట్టు వారం రోజులుగా విశాఖలో చేపట్టిన ప్రాక్టీస్ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా జట్టు సభ్యులు విశాఖ స్టేడియంలో ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబును కలిశారు. ఈ సందర్భంగా ఆయన జట్టు సభ్యులను అభినందించి విజయంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఏసీఏ తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. జాతీయస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనే ఆంధ్ర మహిళా క్రికెట్ జట్టుకు వారం పాటు ప్రాక్టీస్ చేసేందుకు విశాఖపట్నం స్టేడియంలో అవసరమైన సదుపాయాలు కల్పించిన ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్ బాబు ఇతర అపెక్స్ కౌన్సిల్ సభ్యులకు విభిన్న ప్రతిభావంతుల క్రికెట్ కమిటీ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ, సభ్యులు ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి, సురవరపు రామన్ సుబ్బారావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ పి.వెంకట రామ ప్రశాంత్, కౌన్సిలర్ దంతు గౌర్ విష్ణు తేజ్, టీమ్ ఇండియా క్రికెటర్ కె.ఎస్.భరత్, ఆంధ్ర అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ సత్యవతి, వైస్ కెప్టెన్ రమ్య, కోచ్ అజయ్‌రెడ్డి, అసిస్టెంట్ కోచ్ దుర్గారావ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల సోకిన వెంటనే సమాచారం అందించాలి

**వైద్యాధికారి పి.రాంబాబు**

డుంబ్రిగుడ, జనవరి 10 మేజర్ న్యూస్:- గ్రామంలో వ్యాధులు సోకిన వెంటనే స్థానిక వైద్య సిబ్బందికి వెంటనే సమాచారం అందించాలని డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి రాంబాబు చెప్పారు. పోతంగి పంచాయతీ పెద్దపాడు గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా ఆ గ్రామంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల ఇంటింటికి వెళ్లి వైద్యాధికారి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 45 మంది వ్యాధిగ్రస్తులు పాల్గొనగా వారికి రక్త పరీక్షలుతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం శీతకాలం కావడంతో చలి మంచు ఎక్కువగా వేస్తుందని దీంతో జలుబు, దగ్గు, వంటి లక్షణాలు వస్తాయని చెప్పారు. వీటి పై ఎవరు భయభ్రాంతులకు చెందాల్సిన అవసరం లేదని, సాదరణ మందులు వాడితే సరిపోతుందని ఆయన సూచించారు. గ్రామంలో ఎటువంటి వ్యాధులు వచ్చిన తక్షణమే తమ సిబ్బందికి తెలియజేస్తే వైద్య సిబ్బంది గ్రామంలో సందర్శించి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎస్ స్వామి కిరణ్ మై ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## విద్యార్థుల్ని ప్రతిభావంతులు చేయడమే డావెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ లక్ష్యం





మునగపాక మేజర్ న్యూస్ జనవరి 10: మండలం లో తిమ్మరాజుపేట గ్రామంలో ఉన్న డావిన్సీ అంతర్జాతీయ పాఠశాల నందు 10 ,11 తేదీలలో జరుగుతున్న క్రీడా సాంస్కృతిక ఉత్సవ్ 2025 కార్యక్రమంలో భాగంగా నేడు క్రీడాజ్యోతి ప్రజ్వలనం డాక్టర్ జి రామమూర్తి,78 వ కార్పొరేటర్ బి. గంగారావు, సర్పంచ్ భీమిశెట్టి మంగ లక్ష్మి కృష్ణారావు,.విద్యార్థి వెంకటరావు (షిరిడి సాయి లా కాలేజ్ )డాక్టర్ కాండ్రేగుల యశ్వంత్ కుమార్, డాక్టర్, లోకేష్,రిటైర్డ్ నావి ,కే ఎన్ వి సత్యనారాయణ,ఫిజికల్ డైరెక్టర్, అనకాపల్లి . ఎం.ఆర్.వి అప్పారావు,టీచర్ యూనియన్ లీడర్ (జన విజ్ఞాన వేదిక వేదిక )తమ్మి రాజుగారు రిటైర్డ్ ఎం ఈ ఓ తదితరులు జ్యోతి ప్రజ్వలనంలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు ముందుగా క్రికెట్ మ్యాచ్ తదుపరి కోకో జూనియర్స్ బాస్కెట్బాల్ జూనియర్ ,సీనియర్ అథ్లెటిక్స్ ,రన్నింగ్ లాంగ్ జంప్ , స్కేటింగ్ పోటీలలో గెలుపొంది.

## అరుకు సంతలో దొంగల బీభత్సం

డుంబ్రిగుడ, జనవరి 10 మేజర్ న్యూస్:-మండలంలో అరుకు సంతలో శుక్రవారం దొంగలు భీభత్సాన్ని సృష్టించారు. వ్యాపారులను బెదిరించి నగదును దొంగలు అపహరించిన సంఘటన దీనికి సంబంధించి స్థానిక ఎస్సై పాపినాయుడు తెలిపిన వివరాలు విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలానికి చెందిన కాపుగంటి రామచంద్రరావు అనే వ్యాపారుడు తన సహచరులతో కలిసి కాఫీ పంట కొనుగోలుకు ఉదయం ఆరు గంటలకు అద్దెకు తీసుకున్న గోడౌన్లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు వారి వద్దకెళ్లి రెండు బ్యాగులను లాక్కొని పారిపోయారని చెప్పారు. బ్యాగుల్లో రూ.19.76 లక్షలను దొంగలు అపహరించుకు పోయారని అన్నారు. బాధిత వ్యాపారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి జిల్లా ఎస్పీ ఉత్తర్వులతో మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.


## సినీ దర్శకుడు డాక్టర్ పి సి ఆదిత్యకు నెల్సన్ మండేలా స్మారక పురస్కారం

కే కోటపాడు, జనవరి 10 (మేజర్ న్యూస్): సినీ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య కు నెల్సన్ మండేలా స్మారక పురస్కారం నిత్య ప్రయోగశీలి విలక్షణ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య కు మరో అరుదైన పురస్కారం దక్కింది ప్రముఖ త్యాగశీలి ప్రపంచ స్థాయిలో కీర్తిని గడిచిన నెల్సన్ మండేలాను తెలియని వారు ఉండరు. దక్షిణాఫ్రికా ప్రజల స్వేచ్ఛ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా వ్యక్తి పలు విశిష్ట వ్యక్తులకు అందించే పురస్కారాల్లో భాగంగా తెలుగు సినీ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య కు నెల్సన్ మండేలా ఇంటర్నేషనల్ ఎక్సెన్స్ అవార్డు 2025 ని గ్లోబల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ అవార్డును పంపిస్తూ అభినందనలు తెలియజేశారు. డాక్టర్ పిసి ఆదిత్య తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎందరో నూతన నటీనటులను సాంకేతిక నిపుణులను సినీ రంగానికి పరిచయం చేశారు. అలాగే ఎన్నో సందేశాత్మక సామాజిక సమస్యలపై సినిమాలు లఘు చిత్రాలు రూపొందించారు. ఆదిత్య తనదైన ముద్రతో సినీ రంగంలో రాణిస్తూ ఇంకా అవిశ్రాంత ప్రయాణం చేస్తూనే ఉన్నారు. ఈ సేవలను గుర్తించిన గ్లోబల్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ వారు ఆదిత్య కు నెల్సన్ మండేలా స్మారక పురస్కారం అందజేశారు. తాను గతంలో మార్ష్ దేశం పర్యటించినప్పుడు అక్కడ ఉన్నటువంటి నెల్సన్ మండేలా గృహాన్ని దర్శించి పరవశించిపోయానని, ఈనాడు అవార్డు రూపంలో నిరసన మండేలా మా ఇంటికి వచ్చారు అదే నాకు ఆనందం. ఈ అవార్డు నాకు మరింత సమాజ సేవకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా పిసి ఆదిత్యను వారి అభిమానులు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు.




## ఏపీ చీఫ్ సెక్రటరీ విజయనంద్‌కు అభినందనలు

**- బీసీ సెల్ అధికార ప్రతినిధి బలగ సుధాకర్**



ఆరిలోవ, జనవరి10 (మేజర్ న్యూస్) :ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా నియమించిన చీఫ్ సెక్రెటరీ కె. విజయానంద్ ను ఆరిలోవకు చెందిన పార్లమెంటరీ పార్టీ బిసి సెల్ అధికార ప్రతినిధి బలగ సుధాకర్ నగరంలో ఒక ప్రయి వేటు హెూటల్ లో మర్యాద పూర్వకంగా కలసి సాలువతో సత్కరించి ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## పండగకి ఊరేళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఊరు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలి**


**- సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు**




నర్సీపట్నం జనవరి 10 మేజర్ న్యూస్: సంక్రాతి పండుగకి ఉరికెళ్తున్నారా అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నర్సీపట్నం పట్టణ సీఐ గోవిందరావు శుక్రవారం ప్రజలకు జాగ్రత్తలు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు స్థానిక సీఐ మాట్లాడుతూ సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ఊరికి వెళ్లాల్సి వస్తే వారు విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు,బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు.లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు అవి తమతో పాటే తీసుకెళ్లాలని సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం ఏర్పాటు చేసుకోవలన్నారు. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి అన్నారు. వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం అని అన్నారు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలని ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదన్నారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్ సెక్యూరిటీ గార్డ్ సర్వెంట్ గా నియమించుకోవాలని మీ ఇంట్లో సి సి కెమారాలు పెట్టినట్లు అయితే దాని ద్వారా ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని పరిసర ప్రాంతాలను లైవ్ లో ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు అన్నారు. ఊరికి వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నరు. ఎట్టి పరిస్థితులలో సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టవద్దు అన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయల్ 100 కి సమాచారం అందించాలి అని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవింద రావు తెలిపారు.

## ఎంపీటీసీ నిధులతో మూడు త్రాగునీటి చేతి పంపులు

రావికమతం జనవరి 10 మేజర్ న్యూస్ : ప్రాదేశిక పరిధిలో మూడు చేతిపంపులు నిర్మాణానికి శుక్రవారం గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ కోరుకొండ వారి కల్లాలు, జి కొత్తూరు స్మశాన వాటిక, గొంప జంక్షన్ ప్రాంతాల ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి తెచ్చారన్నారు. ఈ మేరకు ఎంపీటీసీ నిధులు మూడు లక్షల రూపాయలతో మూడు చోట్ల చేతిపంపుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గల్లా నానిబాబు ఇందలపు శివ, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్టు

రావికమతం జనవరి 10 మేజర్ న్యూస్ : గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వీరి నుంచి ఐదున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని రావికమతం ఎస్ఐ రఘువర్మ తెలిపారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు నిత్యం స్టేషన్ పరిధిలో నిఘా ఉంచమన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం చినపాచిలి రహదారిలో బైకులపై వెళుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా ఐదున్నర కిలోల గంజాయి కనుకొన్నామన్నారు. వీటిని తరలిస్తున్న గోపాలపటానికి చెందిన ఉజ్వల సాయి , చెలిమూరి చరణ్, జనగామ కు చెందిన శబరి, హైదరాబాద్ చెందిన కరణ్ కుమార్ లను రిమాండ్కు తరలించమన్నారు. వీరి నుంచి రెండు బైకులు , ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొన్నామని ఆయన చెప్పారు.



## హెూం మంత్రి స్వగృహం వద్ద సంక్రాంతి సంబరాలు

**మహిళలకు ముగ్గుల పోటీలు-విజేతలకు నగదు బహుమతులు**

**కోలాటాలు,తప్పుడుగుళ్ళు... భోగిమంటలు,హరిదాసు కీర్తనలు**

**సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటేలా ఏర్పాట్లు**




నక్కపల్లి,జనవరి 10:- నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి స్వగృహం వద్ద హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటనున్నాయి. ఈ నెల 13 తేథి సోమవారం ఉదయం భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభం కానున్నాయని టిడిపి నక్కపల్లి మండలపార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీలు జరగనున్నాయని,విజేతలకు మొదటి బహుమతి (20,000),ద్వితీయ బహుమతి (15,000)తృతీయ బహుమతి (10,000) అని, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రా సంప్రాదాయాలు ఉట్టిపడేలా కోలాహాలంగా కోలాటాలు, తప్పుడుగుళ్ళు కళాకారుల ప్రదర్శనలు జరగనున్నాయన్నారు.పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అనితమ్మ సంక్రాంతి సంబరాల్లో పాల్గొవాలని కొప్పిశెట్టి వెంకటేష్ కోరారు.కార్యక్రమంలో పాయకరావుపేట టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు,యస్ రాయవరం మండల పార్టీ అధ్యక్షులు అమలం కంటి అబద్ధం,కోటఉరట్ల మండలపార్టీ అధ్యక్షులు జానకి శ్రీను,పాయకరావుపేట నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు రమాకుమారి, కొప్పిశెట్టి బుజ్జి,గుర్రం రామకృష్ణ,గోసల శ్రీకాంత్ ,వైబోయిన రమణ,వెలగా శ్రీను,సి హెచ్ పద్దు,కట్టా శ్రీను తదితరలు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలు



సీతమ్మ ధార జనవరి 10(మేజర్ న్యూస్ ): తెలుగు జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాలు సీతమ్మధార రాధాకృష్ణ పంక్షన్ హాల్లో అత్యంత వైభవంగా జరిగాయి. టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఈశ్వర్ చౌదరి, విశాఖ జిల్లా అధ్యక్షులు మల్లవరపు శ్రీనివాసరావు.. ఇతర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగింది. దాదాపుగా 600 మంది జర్నలిస్ట్ సోదరులు ఈ కార్యక్రమానికి హాజరై టీజేఎఫ్ అందించిన సంక్రాంతి కానుకను స్వీకరించారు. నగర పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా జర్నలిస్టులు కానుకను అందుకున్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జర్నలిస్టుల వెల్ఫేర్ తో పాటు నగర ప్రజల సమస్యలను కాపాడటంలో పోలీసులతోపాటు, జర్నలిస్టులు కూడా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిత్యం పనిచేసే జర్నలిస్టుల మానసిక ఒత్తిడిని కూడా తగ్గిస్తాయని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కమిటీకి సూచించారు అనంతరం టీ.జేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఈశ్వర్ చౌదరి మాట్లాడుతూ మీ అందరి సహకారములతో ముందుకు నడిపిస్తున్నమని ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావటానికి వెనక నుండి నడిపిస్తున్న టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లవరపు శ్రీనివాసరావు ఎంతో కృషి చేసారని కొనియాడారు టీ జే ఎఫ్ ద్వారా జర్నలిస్ట్ అందరికి మంచి జరిగే వరకు కృషి చేస్తామని చెప్పారు.

# అయ్యన్న విద్యాసంస్థల్లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

కె.కోటపాడు,జనవరి10, (మేజర్ న్యూస్): మండలం కేంద్రం కె.కోటపాడులోగల అయ్యన్న విద్యాసంస్థలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం వేడుకగా ఘనంగా జరిగాయి. ఈ సంబరాల్లో విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణమంతా సంబరాలతో కళకళలాడింది.పల్లెలో జరిగే సంక్రాంతి పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సాంప్రదాయ వస్త్రధారణతో తెలుగుదనంఉట్టి పడింది.సంబరాల్లో భాగంగా స్కూల్ ప్రాంగణంలో వేసిన "పల్లెటూరు ఇల్లు" సెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఇంటిలో ఉపాధ్యాయినిలు కట్టెల పొయ్యిపై మట్టి పాత్రలో పాలుపొంగించి పరమాన్నం వండి వడ్డించారు. విద్యార్థుల హరిదాసుల వేషధారణ చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంబరాలు సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయ వంటకాల ప్రదర్శనలో తల్లులు పాల్గొన్నారు. స్వయంగా చేసిన వంటకాలను ప్రదర్శించారు.అలాగే ఆకర్షణీయమైన రంగవల్లులు వేశారు. వంటకాలు, ముగ్గుల విజేతలకు అయ్యన్న విద్యా సంస్థల తరపున సంక్రాంతి కానుకలుగా బహుమతులు అందజేశారు. భోగి మంటలు వేశారు. ఈ మంటలు చుట్టూ విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహికంగా




జానపద గేయాలను ఆలపించి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగకు సంబంధించి సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు అలరించాయి. ముద్దులొలికే చిన్నారుల వస్త్రధారణ, నృత్యాలు తల్లితండ్రులకు ముచ్చట గొలిపాయి.ఈ సందర్భంగా అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం మాట్లాడుతూ విద్యార్థులకు, తల్లి దండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంబరాల్లో స్కూల్ డైరెక్టర్ నూర్జహాన్,ప్రిన్సిపాల్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లిలో ఘనంగా ఉత్తరద్వార దర్శనం కార్యక్రమం

**స్వామివారి తిరువీధి మహోత్సవలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు.. ఈవో వి వి సూర్యనారాయణ తదితరులు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్ రాజారావు,తదితరులు**

గరుగుబిల్లి, జనవరి10, మేజర్ న్యూస్: ముక్కోటి ఏకాదశి పర్వ దినము సందర్భముగా తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి మరియు శ్రీ కోదండరామస్వామి ఆలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడా యి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఉత్తరద్వార దర్శనం కార్యక్రమము ను ఘనంగా నిర్వహించారు. ఉద యం శ్రీరామసుప్రభాతసేవ ,ఆరా ధన ,మంగళాశాసనములు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించా రు. అదేవిధంగా మేలతాళాలతో శ్రీస్వామివారి తిరువీధి మహోత్స వము జరిగింది. శ్రీస్వామి వారి తిరువీధి మహోత్సవంలో పెద్ద ఎత్తు న భక్తులు పాల్గొన్నారు. శ్రీస్వామి వారి తిరువీధి మహోత్సవం అనం తరం ముక్కోటి ఏకాదశి పర్వదిన%శీ% సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా భక్తులు వెళ్లి శ్రీకోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరి పారు. ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. భక్తులు ఎటువంటి అసౌకర్యంకు గురికాకుండా ఉండేలా దేవస్థానం కార్యనిర్వాహన అధికారి వి వి సూర్యనారాయణ తగు ఏర్పాట్లు చేశారు. ముక్కోటి ఏకాదశి సంద ర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్ రాజా రావు, జిల్లా పర్యవేక్షకులు శ్రీనివాస రాజు పాల్గొని ఏర్పాట్లను పరిశీలిం చారు. మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పెదారపు పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.







# శ్రీ ప్రకాష్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

పాయకరావుపేట జనవరి 10 మేజర్ న్యూస్: శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అందరినీ



ఆకట్టుకున్నాయి.బోగిమంటలు,సాంప్రదాయ వంటకాలు,గొబ్బెమ్మలు రంగుల ముగ్గులు, హరిదాసుల మధ్య విద్యార్థినుల ఆటపాటలతో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భానుమూర్తి,అకడమిక్ ఇంచార్జిశ్రీ లక్ష్మి, విద్యార్థులు,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాలకు కనీస సౌకర్యాలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు

రావికమతం జనవరి 10 మేజర్ న్యూస్ : గిరిజన గ్రామాలకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.రాజు తెలిపారు . చీమలపాడు పంచాయతీ నేరెళ్ల బంద కు రెండు కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న తారు రోడ్డుకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరెళ్ల బంధ గ్రామానికి పక్క రహదారి లేనందున గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. దీంతో ప్రభుత్వం నుంచి జడ్ జోగంపేట నుంచి నేరెళ్ల బంద వరకు ఉన్న సుమారు నాలుగు కిలోమీటర్ల రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి కి నిధులు మంజూరు చేయించానని తెలిపారు. దీనితోపాటు గ్రామంలో వీధి రోడ్లు సిసి రోడ్లుగా మార్చుతామని త్రాగునీరు ఇంటింటికి సరఫరా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంజరి గంగరాజు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజన కొండనాయుడు , గల్లా నాని బాబు తది తరులు పాల్గొన్నారు.



# రోడ్డున పడ్డ 75 ఏళ్ళ వృద్ధురాలు




సీతమ్మ ధార జనవరి 10(మేజర్ న్యూస్ ): ఆ మహిళ పేరు వరలక్ష్మీ (75), ఒంగోలు దగ్గర మార్కాపురం. గత 15 రోజులుగా మద్రిపాలెం దగ్గర కరాస సమీపంలో సాయిబాబా గుడి రోడ్డులో ఒక ముసలావిడ చలిలో పడుకుంటున్న విషయాన్ని టీవి చానల్ జర్నలిస్ట్ లక్ష్మి గారు ఏయూటీడి కార్యదర్శి ప్రగడ వాసు కు ఫోన్లో సమాచారం ఇవ్వడంతో ఆమెను రెస్క్యూ చేసి టీ.యస్.ఆర్ మహిళా షెల్టర్ హొంకి తరలించడం జరిగింది. భర్త పేరు హరికృష్ణరెడ్డి, తనను విడిచి పెట్టి ఖమ్మం వెళ్లి పోయాడని చెప్పింది. కొడుకు కూడా పట్టించుకోకపోవడంతో మార్కాపురం నుంచి వైజాగ్ వచ్చేసింది. ఆవిడ మానసిక స్థితి దెబ్బతింది. షెల్టర్లో ఆశ్రయం కల్పించి చికిత్స అందించడం జరుగుతుంది.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతిలో ప్రత్యేక పూజలు

## నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, జనవరి 10, మేజర్ న్యూస్ :వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర తిరుపతిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించు కొన్నారు. నియోజవర్గ ప్రజలకు కొత్త సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని వేంకటేశ్వరుని కోరుకున్నారు. రైతులు పాడి పంటలతో పుష్కలంగా సంతోషంగా ఉండాలని, విద్యార్థులు మంచి ఉన్నత విద్యా ప్రమాణాలు అందుకోవాలని నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలతో స్వయం ఉపాధితో సంతోషంగా ఉండాలని దేవదేవుని ప్రార్థించారు ఇతర అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండేలా కరుణించాలని స్నేహభావంతో అంతా కలిసిమెలిసి ఉండి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అందుకు స్థాయిశక్తులు ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.



# ఏ ఎల్ పురం హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

గొలుగొండ. మేజర్ న్యూస్ : సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని పాఠశాలకు శుక్రవారం నుండి సెలవు ప్రకటించడంతో సెలవిచ్చేందుకు ముందుగా ఏ ఎల్ పురం ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ సంక్రాంతి వేడుకల్లో జరిగే సన్నివేశాలను విద్యార్థులకు వివరించారు. పిల్లలకు హరిదాసు వేషధారణలు చేసి అలాగే రంగవల్లులు, భోగిమంటలు, గాలిపటాలు ఎగరవేయడం, కొత్త కుండలో పాలు పొంగించడం సాంప్రదాయ వస్త్రధారణతో విద్యార్థులు అధ్యాపకులు సందడి చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు..





# శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం

**ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

**ఉత్తరద్వారం ద్వారా శ్రీషిరిడి సాయిబాబాను దర్శించుకున్న భక్తులు**

గరుగుబిల్లి, జనవరి 10, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, కాకడహారతి తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ముక్కోటి ఏకాదశి సంద ర్భంగా ఉత్తర ద్వారం ద్వారా భక్తులు వెళ్లి శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు జరిపారు. గరుగుబిల్లి, పెద్దూరు, హిక్కింవలస, తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద మును అందజేశారు.



# నేడు, రేపు సంక్రాంతి సంబరాలు

పార్వతీపురం, జనవరి 10, మేజర్ న్యూస్ : జిల్లాలో సంక్రాంతి సంబరాలను ఈ నెల 11, 12 తేదీల్లో పార్వతీపురంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. సంక్రాంతి సంబరాలు నిర్వహణపట్ల శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరుగుతోందని ఆయన చెప్పారు.



ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గులు, ఆటలు, గాలి పటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గులు, ఆటలు, గాలి పటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు శని ఆదివారాల్లో నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ చెప్పారు. శనివారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు ప్రారంభం అవుతాయని, 11 గంటలకు గాలిపటాల పోటీలు, మధ్యాహ్నం 4 గంటల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులు, స్థానిక కళాకారులతో జానపద, శాస్త్రీయ నృత్యాలు, వివిధ శాఖల ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. 12వ తేదీ, ఆదివారం వివిధ శాఖల ప్రదర్శనలు, చాయా చిత్ర ప్రదర్శన, చిన్నారులు క్రీడలు, ఆహార ప్రదర్శన శాలలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలు పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి టి కనకదుర్గ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, విద్యా శాఖ ఏడి ఎం.ఇ రమా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## - స్వామిని దర్శించుకున్న బుడుమూరి



ఆరిలోవ, జనవరి 10 (మేజర్ న్యూస్ ): జీవీఎంసీ, 9వ వార్డు సింహగిరి కాలనీలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మేరకు వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో సిరం ఈశ్వరరావు, బోనీ త్రినాథ్ అనుగుపల్లి ఈశ్వరరావు, అనుగుపల్లి శంకర్రావు, అప్పలరాజు, సత్యనారాయణ, దుర్గాప్రసాద్ రామ్ సూరి, దేవరాజ్ మహాపాత్ర తదితర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రాష్ట్ర టెన్నికాయిట్ పోటీలు

పలాస జనవరి 10 మేజర్ న్యూస్: పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 11,12 తేదీల్లో రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు టెన్నికాయిట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు,రాష్ట్ర పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.తవిటయ్య శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకు గాను తగిన ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. ఇందులో క్రీడాకారుల నైపుణ్యాన్ని అనుసరించి వారిని జాతీయ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# తిరుపతి తొక్కిసలాటలో మరణించిన శాంతి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ జనవరి 10:- విశాఖ ఉత్తర నియోజకవర్గం 55 వ వార్డులో నివాసం ఉంటున్న శ్రీమతి కండిపిల్లి శాంతి తిరుపతి తోకిసలాట దుర్ఘటనలో మరణించగా ఆమె పార్థివ దేహానికి ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ శ్రీ పి విష్ణుకుమార్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకి గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సహాయం గురించి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా మరియు కుటుంబంలో ఉన్న ఒకరికి ఉద్యోగ కల్పన గురించి తెలియపరచడం అయింది అలాగే కుటుంబ సభ్యులకు మేం అండగా ఉంటామని ధైర్యము చెప్పి దహన సంస్కార నిమిత్తం ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా గోపాలపట్నం తాసిల్దార్ గారు, ఉత్తర నియోజకవర్గం జనసేన ఇన్చార్జి ఉషాకిరణ్ గారు ఈతలపక సుజాత, అరుణ్ బాబు, లెక్కల కృష్ణ, శ్రవణ్, టిడిపి జనసేన బిజెపి వార్డు అధ్యక్షులు టిడిపి జనరల్ సెక్రెటరీ నజీర్ తదితరులు పాల్గొన్నారు..

# పండగకి ఊరేళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి..

## సి ఐ రేవతమ్మ..ఎస్సై వై. తారకేశ్వరరావు ఏ ఎల్ పురం

## ఎస్సై పి. రామారావు గొలుగొండ







గొలుగొండ, మేజర్ న్యూస్ జనవరి 10:- సంక్రాంతి పండుగకి ఊరికెళ్తున్నారా అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ శుక్రవారం తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు స్థానిక సీఐ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ఊరికి వెళ్లాల్సి వస్తే వారు విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు,బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు.లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు అవి తమతో పాటే తీసుకెళ్లాలని సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం ఏర్పాటు చేసుకోవలన్నారు. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్‌స్టేషన్ లో సమాచారం ఇవ్వండి అన్నారు. వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం అని అన్నారు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలని ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదన్నారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్ సెక్యూరిటీ గార్డ్ సర్వెంట్ గా నియమించుకోవాలని మీ ఇంట్లో %జజ% కెమారాలు పెట్టినట్లు అయితే దాని ద్వారా ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని పరిసర ప్రాంతాలను లైవ్ లో ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు అన్నారు. ఊరికి వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నరు. ఎట్టి పరిస్థితులలో సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టవద్దు అన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయల్ 100 కి సమాచారం అందించాలి అని రూరల్ సి ఐ రేవతమ్మ అన్నారు.

# పాఠశాల పరిసరాలు చాలా బాగున్నాయి

## - సామాజిక తనిఖీ బృందం

తగరపువలస, జనవరి 10, మేజర్ న్యూస్ : స్థానిక డా. బిఆర్ అంబేద్కర్ జి.వి.యం.సి ఉన్నత పాఠశాలను సామాజిక తనిఖీ బృందం గురువారం ఉదయం సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై. స్వామి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల




గ్రంథాలయాన్ని, ప్రయోగశాలను, రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థులతో , ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాల గురించి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించి వారు భుజించి సంతృప్తిని వ్యక్తపరిచారు. మధ్యాహ్నం పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో, స్థానిక విద్యావేత్తలతో గ్రామ సభ ఏర్పాటు చేసి పాఠశాల అవసరాలను, సర్వ శిక్ష అభియాన్ అందిస్తున్న పథకాలను గురించి చర్చించారు. భవిష్యత్తు అవసరాల గురించి పాఠశాలకు కావలసిన ఇతర సదుపాయాల గురించి ఉపాధ్యాయులు, సామాజిక తనిఖీ బృందం చర్చించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ ఇప్పాక వరలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు బి. సతీష్, డి. తిరుమల రావు, ఎం. నాగరాజు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఎస్. జగదీష్, ఎస్.చిన్నమనాయుడు, బలరాం,రాధ, సత్యలక్ష్మి, శ్రీనివాసరావు, భవాని, మహాలక్ష్మి, అనసూయ, అప్పారావు, ప్రతాప్, మేరీ, రెడ్డిపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ద్వివక్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం

భీమునిపట్నం, జనవరి, 10, మేజర్ న్యూస్ : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భముగా శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో,శుక్రవారం ఉదయం 4:00 గం నుండి స్వామివారి ఉత్తర ద్వార దివ్య దర్శనం కల్పించారు. భీమిలి పరిసర ప్రాంత 10,000 మంది భక్తులు స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు సేవించి నారు. ఈ కార్య క్రమం ఆలయ అర్చకులు పురాణం శేషా శేషాచార్యులు, విష్ణు వారి పర్యవేక్షణలో జరుగగా, ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి,కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాస రావు, రఘునాథ రెడ్డి, శర్మగారు, వి.తాతాజీ, వారి ఆధ్వర్యంలో కడు వైభవముగా జరిగినది.



# గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

### ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వెల్లడి

### పల్లె పండుగలో పెద్ద ఎత్తున రహదారులు నిర్మాణం ప్రభుత్వవిప్ జగదీశ్వరి

### పాల్గొన్న టిడిపి కన్వీనర్ మధు, తవిటినాయుడు, పురుషోత్తం నాయుడు, రాంబాబు, తదితరులు

గరుగుబిల్లి, జనవరి 10 ,మేజర్ న్యూస్: గ్రామాలభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగు తోందని కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని శివ్వాము గ్రామంలో దాదాపు 3 లక్షల రూపా యలు వ్యయముతో ప్రధాన రహ దారి నుంచి నాగావళి నదికి వెళ్లేం దుకు నిర్మాణం చేపట్టిన సిమెంట్ రహదారిని శుక్రవారం ప్రారంభిం చారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ జగదీ శ్వరి మాట్లాడుతూ గ్రామపంచాయ తీలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈమేరకు కూటమి ప్రభుత్వం ప్రజల కు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ మును అభివృద్ధి పథంలో నడిపిం చేందుకు తనవంతు కృషి చేస్తున్నా నని అయితే నియోజకవర్గం అభి వృద్ధి చేయడానికి తనతోపాటు నాయకులు, ప్రజలు, కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు అక్కేన మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రా పు పురుషోత్తంనాయుడు, మరడా న తవిటినాయుడు ,అంబటి తవిటి నాయుడు (రాంబాబు) ,పల్ల పాపి నాయుడు, గుంట్రెడ్డి అప్పలనా యుడు, ఎంపీడీ వో జి పైడితల్లి, రాయల పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.







# భోగి పండగ సందర్భంగా పిజిఆర్ఎస్‌కు సెలవు

## జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు



అనకాపల్లి ప్రతినిధి, జనవరి 10, మేజర్ న్యూస్: జనవరి 13వ తేదీన బోగి పండుగ సంధర్భంగా ప్రభుత్వ సెలవు దినము నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పి.జి.ఆర్.ఎస్.) జనవరి 13వ తేదీన నిర్వహించబడదని జిల్లా రెవిన్యూ డివిజినల్ అదికారి వై. సత్యనారాయణరావు తెలియజేసారు. కావున ప్రజలు పై విషయము గమనించవలిసినదిగా తెలియజేసారు.

## కోడి పందెం రాయుళ్ళుని పట్టుకున్న టాస్క్ ఫోర్స్‌పోలిసులు



ఆనందపురం, జనవరి 10 మేజర్ న్యూస్: ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆనందపురం మండలం రామవరం గ్రామంలో కోడి పందెం రాయుళ్ళు ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్‌పోలిసులు..కోడి పందేల్లో మాజీ ఎమ్మెల్యే ను పట్టుకున్న పోలిసులు..సుమారు 2 లక్షల 7 వేలు రూపాయలు 8 కోళ్ళు.. 20 కోడి కత్తులు..29 మంది పందెం రాయుళ్ళు అదుపులోకి తీసుకున్న పోలీసులు గాజువాక మాజీ ఎంఎల్ఏ చింతలపూడి వెంకట్రామయ్య తో పాటు 28 మంది పై కేసు నమోదు చేసిన ఆనందపురం పోలిసులు.

# కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం

## - మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



బుచ్చయ్యపేట, జనవరి 10, మేజర్ న్యూస్: రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం వైసీపీ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని చోడవరం మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మండిపడ్డారు. 2024 డిసెంబర్ 30వ తేదీన బుచ్చయ్యపేట మండలం దిబ్బిడి గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకోగా కూటమి నాయకులు ప్రేరేపించి వైసిపి వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం వారి నైజానికి నిదర్శనం అన్నారు. శుక్రవారం అరెస్ట్ అయిన చినబాబు మరియు నాయకులు బెయిల్ పై విడుదల కావడంతో వారి ఇంటికి వెళ్లి ధర్మశ్రీ పరామర్శించి ధైర్యం చెప్పారు. గతంలో తమ ప్రభుత్వం ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు. కేవలం వ్యక్తిగత కక్షలు పెట్టుకొని అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పంచుకోవాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ మంచి పేరు తెచ్చుకోవాలి తప్ప ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ గొంపా అప్పారావు, బుచ్చయ్యపేట మాజీ సర్పంచ్ సుంకర గాంధీ, మరియు దిబ్బిడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు



బుచ్చయ్యపేట, జనవరి 10, మేజర్ న్యూస్: మండలం లో దిబ్బిడి మరియు బుచ్చయ్యపేట గ్రామాల్లో ఉపాధి హామీ నిధుల నుండి నూతనంగా నిర్మించిన సి.సి రోడ్లను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్ .ఎస్ రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు కు సన్మానం చేశారు. నిధుల మంజూరుకు వినతి గ్రామంలో గల పైడితల్లమ్మ అమ్మవారి ఆలయ మండపం నిర్మాణానికి, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి, పలు సి.సి రోడ్డు ల నిర్మాణం నకు నిధుల మంజూరు చేయాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, సీనియర్ నాయకులు దోంకిన అప్పలనాయుడు, ఎం.పీ.డి.ఒ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, పాల సంఘం అధ్యక్షులు ముమ్మిన సూర్యనారాయణ, సానపతి శ్రీనివాసరావు, పెడిరెడ్ల రాజు, ముమ్మిన నాగరాజు, సానపతి మణికంఠ, సుంకర శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ

గాజువాక ,మేజర్ న్యూస్ : జీవీఎంసీ 58 వ వార్డ్ పిలకవానిపాలెం కాలని, శ్రీహరిపురం లో ఇఫ్కో (సమగ్ర రైతు సహకర సంస్థ) ఆధ్యర్యంలో మైక్రో లెండింగ్ లో భాగంగా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టిడిపి ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొని మహిళలకు నిత్యవసర




సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ మహిళలకు ఇఫ్కో సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు అందజేయడం ఎంతో ఆనందకరమైన విషయం అని అన్నారు. అనంతరం ఇఫ్కో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇఫ్కో సంస్థ అందిస్తున్న ప్రోత్సాహకలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మహిళ బృందాలకు స్వయం ఉపాధి కల్పించాయన్నారు. మహిళలకు స్వయ ఆర్థిక అభివృద్ధికి ఆర్థికంగా సహకరిస్తు వారి జీవనసాధికి ఉపయోగనుడే వివిధ రకాల వస్తు ఉత్పత్తికి శిక్షిణ పరిశ్రమ స్థాపనకు పూర్తిగా సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ కోరాడ శ్రీను, 58 వ వార్డు ఇంచార్జ్ శ్రీ సీతారాం , స్టేట్ వెలమల కమ్యూనిటీ క్లస్టర్ ఇంచార్జ్ సిహెచ్ రామ్మోహన్ నాయుడు , వార్డు ఇంచార్జ్ లు,జనసేన నాయుకులు, విశాఖపట్టం డి. పి. యమ్ కూమారస్వామి మండల ఎగ్జిక్యూటివ్ లు రాజ్యలక్ష్మి, సావిత్రి అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెవిన్యూ మంత్రి జన్మదిన వేడుకలు

గాజువాక, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర సర్దార్ గౌతు లచ్చన్న గీత సహకులాల యువజన సంఘం అధ్యక్షులు ఏకుల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని



సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు ట్రూత్ చారిటబుల్ ట్రస్ట్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కటింగ్ చేసి పేద అనాధ పిల్లలకు కేకులు తినిపించి అనంతరం వారికి అల్పాహారం , పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అనగాని సత్యప్రసాద్ సేవా దృక్పథంతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి ఆయన ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్యం పాలసీ అమలులో ముఖ్యపాత్ర వహించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో గీత కులస్తులు సమస్యలను పరిష్కారం కొరకు శక్తివంతన లేకుండా కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నెల్లి అప్పలరాజు,పింకీ అభిషేక్, న్యాయవాది పోలవరపు రమణబాబు, అనిపెద్ధి ఈశ్వరరావు, సంజీవ్ ప్రసాద్ ,కారి కుమార్,బి రామారావు,మామిడి వాసు, చల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల అక్షరాస్యతతోనే

# బాల్య వివాహాలు అదుపులోకి వస్తాయి



రావికమతం జనవరి 10 మేజర్ న్యూస్: బాల్య వివాహాలు అరికట్టడానికి ప్రభుత్వం కఠినమైన చట్టాలు అమలు చేస్తున్నప్పటికీ ఎదొక మూల ఇంకను బాల్యవివాహాలు కొనసాగుతున్నాయని స్త్రీ సంక్షేమ శాఖ బాల్యవివాహాల నిరోధిక ప్రతినిధి లోవరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కొత్తకోట జూనియర్ కాలేజీ విద్యార్థినిలకు బాల్య వివాహాల వలన ఎదురయ్యే అనర్ధాలను వివరించారు. బాలికలందరూ అక్షరాస్యులు అయితే పెద్దలు ఒత్తిడి చేసినప్పటికీ బాల్య వివాహాలను తిరస్కరించగలిగే శక్తి వస్తుందన్నారు. ఈ కారణంగా నిర్బంధ బాలిక విద్యను ప్రోత్సహించాలని కోరారు. బాల్య వివాహాలు ఎదురైన పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్లు 100,1098,112కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# పరవాడలో దోమల మందు ప్యాగింగ్

పరవాడ, జనవరి 10, మేజర్ న్యూస్ :దోమల నిర్మూలనకు గ్రామంలో ప్యాకింగ్ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ సిరపురలు అప్పలనాయుడు తెలిపారు .శనివారం గ్రామంలో భారీ ప్యాకింగ్ మిషన్ ను ఆటోలో తీసుకువచ్చి గ్రామాల గ్రామంలో గల అన్ని వీధులలో ప్రధాన సెంటర్లలో దోమల నిర్మూలనకు ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి ధర్ పట్నాయక్, పంచాయతీ సిబ్బంది రొంగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోదీ దారుణంగా మోసం చేశారు

## విశాఖ పర్యటనలో విభజన హామీలపై ప్రధాని ఒక్క మాట మాటాడలేదు

## మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధం

## మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరం - పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

విశాఖపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్ : ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. విశాఖ పర్యటనలో భాగంగా శుక్రవారం ఆమె నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోదా ఇస్తామని మోడీ మోసం చేశారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని షర్మిల విమర్శించారు. ఇంకా ఏమన్నారంటే... మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. విశాఖ స్టీల్ మీద ఎటువంటి ప్రకటన లేదు. ప్రైవేటీకరణ మీద వైఖరి ఏంటో చెప్పలేదు. ఉత్తరాంధ్ర-రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ నిధులు గురించి మాట్లాడలేదు. కడప స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడలేదు. అలాంటి పార్టీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయి. ఇదెక్కడి న్యాయం. అంటూ మండిపడ్డారు. ఏపీ ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో చంద్రబాబుది సక్రమ సంబంధం అయితే... జగన్‌ది అక్రమ సంబంధం. బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన జగన్... రాజశేఖర్ రెడ్డి ఆశయాలను గంగలో కలుపుతున్నారు. రాజశేఖర్ రెడ్డి



గారు మతతత్వ బీజేపీని నిరంతరం వ్యతిరేకించారు. ఆయన వారసులమని చెప్పుకునే జగన్ బీజేపీతో ఎందుకు కొమ్ముకొస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి వారసుల్లో బీజేపీని వ్యతిరేకిస్తుంది నేను మాత్రమే. ఈ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరం" అని షర్మిల పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి, నగర నేతలు పాల్గొన్నారు.

# రెండు బోలోరో వాహనములలో రవాణ చేస్తున్న గంజాయిని చాకచక్యంగా పట్టుకున్న పాచిపెంట పోలీసులు

సీతానగరం/పార్వతీపురం, జనవరి 10, మేజర్‌న్యూస్ : మన్యం జిల్లా పాచిపెంట మండలం, మాతుమూరు ఊరు దరి వేటగానివలస జంక్షన్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపడుతూ రెండు బోలోరో వాహనంలలో గంజాయిని అరుకు వైపు నుండి సాలూరు వయా విజయనగరం కు తరలిస్తున్న ఆరుగురు నిందితులను అరెస్టు చేసి, 671 కిలోల గంజాయిని, , 05 సెల్ ఫోన్స్ , రెండు బోలోరో వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎస్. వి. మాధవ్ రెడ్డి జనవరి 10 న సాలూరు రూరల్ పోలీసు స్టేషను వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళ్ళితే.. జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఆదేశాలతో పాచిపెంట పోలీస్ వారికి గంజాయి అక్రమరవాణా గురించి రాబడిన విశ్వసనీయ సమాచారంపై తేది 10న ఎస్.ఐ, పాచిపెంట మరియు వారి సిబ్బంది ని వివిధ బృందాలుగా విభజించి, మాతుమూరు ఊరు దరి వేటగానివలస జంక్షన్ వద్ద, వాహనములు ఉదయం 06 గంటలకు తనికీ చేయుచుండగా ఇంతలో ఓ డి 10పి 5913 , ఏపీ39 ఏఈ 9526 అను నెంబర్లు గల రెండు బోలోరో వాహనములు అరుకు వైపు నుండి సాలూరు వైపు వస్తూ వాహనములు తనిఖి చేయుచున్నపోలిస్ వారిని చూసి వారు తప్పించుకొనుటకు ప్రయత్నించగా అంతట ఎస్.ఐ, పాచిపెంట మరియు వారి సిబ్బంది వెళ్లి సదరు రెండు వాహనములను అనుమానం తో ఆపి తనిఖీ చేయగా,ఆ వాహనంలో గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. పట్టుబడిన రెండు వాహనంల లో 671 కిలోల గంజాయి (300 పెకెట్స్) ఉందన్నారు. అదే విధంగా గంజాయిని అరుకు వైపు నుండి సాలూరు వయా విజయనగరం కి తరలిస్తున్నట్లుగా తెలిసిందన్నారు. నిందితులు ఆరుగురును దర్యాప్తులో గుర్తించామని, కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కి తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

